క్లుప్తంగా

టీడీపీని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరు



ఎన్నికల ప్రచారంలో సుబ్బారెడ్డి, నాయకులు

సిద్దవటం : తెలుగుదేశం పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ప్రజలందరూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైపే ఉన్నారని మాధవరం – 1 మాజీ సర్పంచ్ మేకపాటి సుబ్బారెడ్డి తెలిపారు. సిద్దవటం మండలం మాధవరం – 1 గ్రామ పంచాయతీ పరిధిలోని పార్వతీపురంలో శనివారం ఆయన స్థానిక వైఎస్‌ఆర్‌సీపీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని ప్రతి ఇల్లు తిరిగి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల బ్యాలెట్ నమూనా పత్రాలను చూపించి ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు ఎలా వేయాలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను ఆదరించాలని విన్నవించారు. కార్యక్రమంలో పల్లె సుబ్బరామిరెడ్డి, వి.శ్రీనివాసులరెడ్డి, ఎంపీటీసీలు డి.శివయ్య, జి.లక్ష్మిరెడ్డి, అరవ నారాయణరెడ్డి, డి.రమణారెడ్డి, వేణు, బి.శివయ్య, హరి, వెంకటేష్, ఎన్.నరేష్, పి.వెంకటసుబ్బారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు మంగంపేటలో ఎంపీ, ఎమ్మెల్యేల ఎన్నికల ప్రచారం

ఓబులవారిపల్లె : నేడు ఆదివారం మంగంపేట పునావస కాలనీ – 1లో ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కార్పొరేషన్ డైరెక్టర్‌లు కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు. ఉదయం ఎనిమిది గంటలకు ప్రచారాన్ని నిర్వహిస్తామని తెలిపారు. రోడ్ షో అనంతరం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తారన్నారు.


వలంటీర్ల రాజీనామా



రాజీనామా చేసిన వలంటీర్లు

చిట్వేలి : పోల్లోపల్లి సచివాలయం పరిధిలో ఉన్న 10 మంది వలంటీర్లు శనివారం రాజీనామా చేశారు. బ్యాంకుల వద్ద అవస్థలు పడుతున్న అవ్వాతాతల పింఛన్ కష్టాలు చూసి చలించిపోయామని వలంటీర్లు తెలిపారు. 58 నెలలు అవ్వాతాతలకు ఎటువంటి ఇబ్బందులు ఎదురు కాకుండా పింఛన్‌లు అందజేశామన్నారు. ప్రతిపక్ష నేత స్వార్థ రాజకీయాలకు పండుటాకులు పింఛన్ తీసుకోవడంలో పింఛన్‌దారులు పడుతున్న కష్టాలను చూసి ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ మద్దతుగా నిలిచి తిరిగి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుంటామని వారు తెలియజేశారు. ఈ విషయమై ఎంపీడీఓ వెంకటరంగారావును వివరణ కోరగా ఆయన స్పందిస్తూ 10 మంది వలంటీర్లు రాజీనామా చేశారని, రాజీనామా పత్రాలను పైఅధికారులకు పంపించామని ఆయన చెప్పారు.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతి ఇంటా మేలు



ఇంటింటి ప్రచారంలో లక్ష్మీప్రసాద్‌యాదవ్

రాజంపేట : వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి పీవీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కువైట్ వైఎస్సార్‌సీపీ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు లక్ష్మీప్రసాద్‌యాదవ్ అన్నారు. నందలూరు మండలంలో లేబాక, ఈదరపల్లె, నడిగడ్డ అగ్రహారం, దుర్గాపురంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గడపకు నవరత్నాలు చేరాయన్నారు. సీఎం వైఎస్ జగన్ వల్ల ప్రతి ఇంటా మేలు జరిగిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పల్లె ముంగిటకు ప్రభుత్వాన్ని తీసుకొచ్చారన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం తీసుకొచ్చారన్నారు. నియోజకవర్గంలో ఎక్కడ వైఎస్సార్‌సీపీ ప్రచారం చేసిన ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. కార్యక్రమంలో నందలూరు వైఎస్సార్‌సీపీ స్థానిక నేతలు, యువకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించాలి

పీలేరు : ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించాలని ఎన్నికల అబ్జర్వర్ కవిత ఎస్.మణ్జికెరి, ఆర్‌వో ఫర్మాన్ అహ్మద్ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాయచోటి, చిట్వేలు, కోడూరు, గాలివీడు, సంబేపల్లె, బి.కొత్తకోట, మదనపల్లె మండలాలకు సంబంధించి పీవో, ఏపీవోలకు శనివారం మూడో విడత శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంకితభావంతో విధులు నిర్వహించాలని, పోలింగ్ సమయంలో భావోద్వేగాలకు లోను కాకూడదన్నారు. నేటి నుంచి రెండు రోజులపాటు పోస్టల్ బ్యాలెట్ స్వీకరించనున్నట్లు తెలిపారు.

చిట్వేలి.. ప్రగతితో పరిఢవిల్లి

- సంక్షేమం.. అభివృద్ధే ప్రభుత్వ ఎజెండా
- చిట్వేలి – కోడూరు రోడ్డు విస్తరణకు శ్రీకారం
- ఆరోగ్యం నుంచి ఆధ్యాత్మికత పెంపు వరకు
- సంక్షేమంతో అన్ని వర్గాలకు చేయూత
- చిట్వేలి మండల దశదిశా మార్చేలా సాగిన వైఎస్సార్‌సీపీ పాలన

చిట్వేలి: మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్న చిట్వేలి మండలం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో సంక్షేమం, అభివృద్ధితో చిట్వేలి మండలం పరిఢవిల్లింది. అభివృద్ధి పరంగా చూస్తే మండలంలో ప్రజల చిరకాల కలగా మిగిలిపోయిన చిట్వేలి – రైల్వేకోడూరు ప్రధాన రహదారి వెడల్పు పనులు రూ.35 కోట్లతో ప్రారంభించారు. గుంజన నది పరిసరాలు కోతకు గురికాకుండా నివారించేందుకు రూ. 6.65 కోట్లతో రక్షణ గోడ పనులు వడివడిగా జరుగుతున్నాయి. రాజుకుంట పంచాయతీ అశోక్ నగర్ ఎస్టీ కాలనీలో టీటీడీ నిధులు రూ. 10 లక్షలతో రామాలయం నిర్మాణం పూర్తి అయ్యే దశకు చేరుకుంది. అలాగే పాలనను ప్రజల చెంతకు తెచ్చేందుకు మండలంలో రూ.5.55 కోట్లతో 13 సచివాలయాలు నిర్మించారు. వీటికి అనుసంధానంగా రూ. 383400 కోట్లతో 13 రైతు భరోసా కేంద్రాలను నిర్మించారు. గ్రామాల్లో అందరికీ ఆరోగ్యాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు రూ. 1,92,50,000ల నిధులతో 11 విలేజ్ క్లినిక్‌లు నిర్మించారు. 13 సచివాలయాల పరిధిలో రూ. 2.60 కోట్లతో గ్రామాల్లోని వీధుల్లో సిమెంట్ రోడ్లు నిర్మించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నవరత్నాలలో భాగంగా పార్టీలు, కుల, మతాలకతీతంగా అర్హులకు సంక్షేమ పథకాలు అందించారు.

గ్రామీణ రోడ్లకు మహర్దశ

మండలంలో ఒక్కొక్క సచివాలయానికి రూ. 20 లక్షలు చొప్పున 13 సచివాలయాల పరిధిలోని గ్రామాల్లో రూ. 2.60 కోట్లతో వీధుల్లో సిమెంట్ రోడ్లు నిర్మించారు. గతంలో పలు గ్రామాల్లోని వీధులు చిన్నపాటి వర్షానికే నడిచేందుకు కూడా వీలు లేకుండా మారేవి. తమ వీధిలో రోడ్లు ఎప్పుడు బాగుపడుతాయని ప్రజలు అనుకుంటూ ఉండేవారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తయిన గ్రామాల్లో ప్రజలు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకున్నారు. గ్రామాల్లో రోడ్లు మారడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.



రాజుకుంటలో నిర్మించిన రైతు భరోసా కేంద్రం

రూ. 10 లక్షలతో అశోక్ నగర్ ఎస్టీ కాలనీలో రామాలయం..

గ్రామాల్లో ఆధ్యాత్మిక చింతన కలిగించేందుకు ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ఆలయాలను నిర్మించారు. ఇందులో భాగంగా టీటీడీ నిధులు రూ.10 లక్షలతో రాజుకుంట పంచాయతీ అశోక్ నగర్ ఎస్టీ కాలనీలో రామాలయం నిర్మాణ పనులు చకచకా జరుగుతున్నాయి.

సంక్షేమంతో మారిన బ్రతుకులు

అర్హులందరికీ సంక్షేమం అందించి వారి బ్రతుకుల్లో మార్పును తీసుకురావాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది. పింఛన్ నుంచి ఆసరా వరకు, డ్వాక్రా రుణాల వడ్డీ మాఫీ నుంచి అర్హులైన పేదలకు ఇంటి స్థలాల వరకు అందిస్తూ అన్ని వర్గాల కుటుంబాలలో ప్రభుత్వం సంతోషాలను నింపింది. సంక్షేమ పథకాల ద్వారా ఒక్క చిట్వేలి మండలంలో రూ.231 కోట్ల పైచీలుకు సొమ్మును లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసింది.

విద్యా విధానంలో సమూల మార్పు

గత ప్రభుత్వం పాలనలో విద్యా వ్యవస్థ తీవ్ర నిర్లక్ష్యానికి గురైంది. వందల పాఠశాలలను మూసివేయించి గ్రామాల్లో పేద విద్యార్థులకు విద్య అందకుండా చేసింది. కానీ 2019లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటయ్యాక విద్యా వ్యవస్థ బలోపేతం దిశగా అడుగులు వేశారు. నాడు – నేడు పథకం కింద మండలంలోని 34 పాఠశాలలకు రూ.4.5 కోట్లతో అన్ని సౌకర్యాలు కల్పించి, బడుల రూపురేఖలను మార్చారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందిస్తూ, ఎప్పటికప్పుడు వారి మెరుగుదలను తల్లిదండ్రులకు తెలియజేస్తూ ఇంకా రాణించడానికి తీసుకోవాల్సిన చర్యలను తెలియజేస్తున్నారు. వీటికి అదనంగా 8వ తరగతి విద్యార్థులకు బైజూస్ కంటెంట్ కూడిన పాఠ్యాంశాలను ట్యాబ్‌లో పొందుపరిచి వారికి అందించారు.

రహదారుల విస్తరణకు ప్రాధాన్యత

ప్రజలకు ఎన్నో ఏళ్లుగా కలగా మిగిలిపోయిన చిట్వేలి – రైల్వేకోడూరు రోడ్డును రూ.35 కోట్లతో వెడల్పు పనులు చేపట్టారు. పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. నిర్మాణ పనులు పూర్తయితే త్వరలో మండలవాసుల చిరకాల కోరిక తీరనుంది.



మార్లోపల్లిలో గ్రామ సచివాలయం

రూ.6.65 కోట్లతో రక్షణగోడ పనులు

మండల కేంద్రమైన చిట్వేలిలో గుంజన నది పరిసరాలు కోతకు గురి కాకుండా ఉండేందుకు రెండు దఫాలుగా రూ. 6.65 కోట్లతో రక్షణగోడ నిర్మాణం పనులు జరుగుతున్నాయి. దీంతో నది పరిసరాలలో ఉన్న గృహస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

పాలనా సంస్కరణకు సచివాలయాలు నిదర్శనం

సచివాలయాల నిర్మాణంతో పాలన ప్రజల చెంతకు వచ్చింది. ఈ వ్యవస్థతో ప్రభుత్వ పథకాలు, వృద్ధులకు పింఛన్లు, ప్రజలకు కావాల్సిన సర్టిఫికెట్లు తదితర అవసరాలు సచివాలయాలు ద్వారా అందుబాటులోకి వచ్చాయి. దీంతో అన్ని అవసరాలు స్థానికంగా తీరుతుండటంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



గుంజన నది కోత నివారణకు నిర్మించిన రక్షణ గోడ

రైతుల అవసరాలు తీరుస్తున్న ఆర్‌బీకేలు

రైతులకు అందుబాటులో ఉండేందుకు సచివాలయాలకు అనుబంధంగా ఆర్‌బీకేలను నిర్మించారు. గతంలో విత్తనాలు, ఎరువులు కావాలంటే రైతులు ఎన్నో వ్యయ ప్రయాసలు కోర్చి నియోజకవర్గం మండల కేంద్రాలకు వెళ్లాల్సి వచ్చేది. ఆర్‌బీకేల నిర్మాణంలో రైతులకు రైతులకు గ్రామంలోనే అన్నీ అందుబాటులోకి వచ్చాయి. దీంతో రైతులు ఆనందంగా ఉన్నారు.

డా.వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌తో ప్రజారోగ్యం పదిలం

చిట్వేలి వాసులు ఆరోగ్యం బాగలేకపోతే ఇతర ప్రాంతాల్లోని ఆసుపత్రులకు వెళ్లేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి మారింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటయ్యాక గ్రామాల్లోనే ప్రజలకు వైద్య సేవలు అందించాలనే సంకల్పం ప్రతి పంచాయతీలో ఒక విలేజ్ హెల్త్ క్లినిక్‌ను నిర్మించి, సిబ్బంది అందుబాటులోకి తెచ్చి 16 రకాల వైద్యసేవలను అందిస్తున్నారు. ఇంటింటికి వైద్య సేవలను అందించి అందరి మన్ననలు పొందుతున్నారు.



వేగంగా జరుగుతున్న చిట్వేలి-రైల్వేకోడూరు రోడ్డు పనులు, విలేజ్ క్లినిక్ భవనం, అశోక్ నగర్ ఎస్టీ కాలనీలో నిర్మాణంలో ఉన్న శ్రీరామాలయం, రాచపల్లి వీధుల్లో సిమెంట్ రోడ్డు దృశ్యం

అభివృద్ధి ప్రదాతకు మరో అవకాశమిద్దాం

- వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను భారీ మెజార్టీలతో గెలిపించండి
- ఇంటింటి ఎన్నికల ప్రచారంలో రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి



ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎంపీ మేడా, ఎంపీపీ, నాయకులు

నందలూరు(రాజంపేట) : అభివృద్ధి ప్రదాతకు మరో అవకాశం ఇద్దామని రాజ్యసభ సభ్యులు (ఎంపీ) మేడా రఘునాథరెడ్డి, ఎంపీపీ మేడా విజయ భాస్కర్ రెడ్డి, సిద్దవటం ఇన్‌చార్జ్ మేడా మధుసూదన్‌రెడ్డిలు అన్నారు. శనివారం ఎర్రచెరువు గ్రామ పంచాయతీలోని గ్రామాల్లో ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆయా గ్రామస్తులు శాలువా, పూలమాలలతో వారికి బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఏ నాయకుడు చేపట్టని విధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్న పథకాలను తీసుకువచ్చి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారని పేర్కొన్నారు. ఈ పథకాలు మరలా కొనసాగాలంటే తిరిగి వైఎస్ జగన్ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. మే 13న జరగబోవు ఎన్నికలలో ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డిల ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఆయా గ్రామస్తులు నీటి సమస్య ఉందని, బోర్లు వేయించాలని వారిని కోరగా ఎన్నికల అనంతరం మీ సమస్యలను తమ సొంత నిధులతో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దీంతో గ్రామస్తులు మేడా కుటుంబం వెంటే తాముంటామని ముక్తకంఠంతో మద్దతు పలికారు. కార్యక్రమంలో దంతల నరసారెడ్డి, కొత్తూరు ఎల్లారెడ్డి, దంతల యానాదిరెడ్డి, బయనబోయిన వేణు, బొమ్మవరం శంకర్‌రెడ్డి, కోడికాళ్ల భీమా, యు.శంకర్ రెడ్డి, బొమ్మవరం రఘునాథరెడ్డి, సాత్తుపల్లి వేణుగోపాల్ రెడ్డి, ఒంటిమిట్ట నరసింహారెడ్డి, అన్నం నాగేంద్ర, పల్లె మాధవి, కరిముల్లా ఖాన్, ఓట్స్ శ్రీనివాసులు, సోమిశెట్టి ప్రభాకర్, నాగ సుబ్బయ్య, కాకి చంద్ర, అరిగె నాని, శ్రీనివాసరాజు, ఎంపీటీసీలు ఆకేపాటి రమేష్‌రెడ్డి, తుమ్మల శ్రీధర్‌గౌడ్, సర్పంచ్‌లు గీతాల నరసింహారెడ్డి, మోహన్ రెడ్డి, మైనుద్దీన్, మహిళా నాయకురాళ్లు వాణి, లక్ష్మీదేవి, శివకుమార్, దేవి, నాగరాణి, అమ్మి, మౌనిక, పద్మ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేయండి



గాదెల పంచాయతీలో ప్రచారం చేస్తున్న దృశ్యం

ఓబులవారిపల్లె : రాజంపేట ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, రైల్వేకోడూరు ఎమ్మెల్యే అభ్యర్థి కొరముట్ల శ్రీనివాసులకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి అఖండమైన మెజార్టీతో గెలిపించాలని ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్ రెడ్డి ప్రజలను కోరారు. శనివారం గాదెల పంచాయతీ పరిధిలోని తల్లెంవారిపల్లె, కొత్తపల్లి దళితవాడ గ్రామాలలో ఆయన, మాజీ ఎంపీపీ రామకృష్ణయ్య, నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సాయికిషోర్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ సేవలు పల్లెలకు చేరాయన్నారు. గ్రామాల అభివృద్ధికి చిత్తశుద్ధితో వ్యవహరించిన పార్టీ వైఎస్సార్‌సీపీ ఒక్కటేనని తెలియజేశారు. అంతకు ముందు తల్లెంవారిపల్లెలో చిన్నిరెడ్డి అశోక్ రెడ్డి నాయకులను పూలమాలతో ఘనస్వాగతం పలికారు. టంగుటూరి కృష్ణారెడ్డి, సర్పంచ్ కృష్ణయ్య, స్థానిక పార్టీ నాయకులు కె.భాస్కర్ రెడ్డి, కె.నారాయణ రెడ్డి, గురివిరెడ్డి, సుధీర్ రెడ్డి, డి.విజయ్ ముదిరాజ్, కె.అమర్నాథ్‌రెడ్డి, ఎంపీటీసీ నరసింహ, జి.రెడ్డయ్య, కె.వెంకట్ రెడ్డి, పెంచలయ్య, యువరాజ్, ముక్కా వెంకటసుబ్బారెడ్డి, ఎం.శ్రీకాంత్ రెడ్డి, సానుగారి సుబ్బారెడ్డి, అక్కిరెడ్డి మధురెడ్డి, సుంకేశుల రఫీ, సర్పంచ్‌లు జరుగు నారాయణరెడ్డి, పాపిరెడ్డి, ఆళ్ల ఈశ్వరయ్య తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

పథకాలను వివరిస్తూ.. ఫ్యాన్ గుర్తుకు ఓటును అభ్యర్థిస్తూ..

ప్రచారంలో పాల్గొన్న కొల్లం గంగిరెడ్డి, ఎంపీపీ ముద్దా బాబుల్‌రెడ్డి, నాయకులు



ఇంటింటి ప్రచారంలో వైఎస్సార్‌సీపీ నాయకులు

పుల్లంపేట : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రజలకు చేకూరిన లబ్ధిని వివరిస్తూ.. జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఆ పార్టీ సీనియర్ నాయకుడు కొల్లం గంగిరెడ్డి, ఎంపీపీ ముద్దా బాబుల్‌రెడ్డిలు ఓటర్లను విజ్ఞప్తి చేశారు. శనివారం వారు రామాపురం, తిప్పాయిపల్లె పంచాయతీల పరిధిలోని గ్రామాల్లో జెడ్పీటీసీ రామనాథం, ముద్దా రామసుబ్బారెడ్డి, అడ్వకేట్ నాయక్, పెంచల్‌నాయుడు, శ్రీనివాస చౌదరిల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరోమారు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజంపేట పార్లమెంటు సభ్యులుగా పీవీ మిథున్ రెడ్డికి వైట్ కలర్ ఈవీఎంపై, బ్యాలెట్ నమూనా సీరియల్ నెంబరు (3), కోడూరు శాసనసభ అభ్యర్థిగా కొరముట్ల శ్రీనివాసులకు పింక్ కలరు ఈవీఎంపై బ్యాలెట్ నమూనా సీరియల్ నెంబరు (1)పై వీరి ఇరువురికి ప్రతి ఒక్కరూ తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ముస్తాక్, మాజీ ఎంపీపీ జయశంకర్‌నాయుడు, రామిరెడ్డి, నాగిరెడ్డి సుదర్శన్ రెడ్డి, సొసైటీ చైర్మన్ రంగారెడి, తురక శ్రీనివాసరెడ్డి, మహేందర్ రెడ్డి, నారాయణ రెడ్డి, కార్తిక్ రెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, సుమంత్‌రెడ్డి, నలినికాంత్‌రెడ్డి, ఓబిలి శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ పార్థసారథి, సుధీర్ రెడ్డి, మూరి శంకర్‌రెడ్డి, సామా రాంబాబు, బికె మణి, సాయి, సురేందర్‌రెడ్డి, దళవాయిపల్లి సర్పంచ్ సిద్దు, దొండ్లోపల్లి సర్పంచ్ మణి, దుగ్గి సురేష్, ధనుంజయ, గుణ, వెంకటేష్, రవి, రాజ, సర్పంచ్ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

పాడైన పాల ప్యాకెట్లు ఇవ్వొద్దు

వీరబల్లె(రాయచోటి టౌన్) : పాడైన పాల ప్యాకెట్లు ఇవ్వవద్దని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సరసత్వమ్మ సూచించారు. విలేకరులతో ఆమె మాట్లాడుతూ మండలంలోని పెద్ద హరిజనవాడ అంగన్‌వాడీ కేంద్రంలో పాడైన పాల ప్యాకెట్లు ఉన్నట్లు గుర్తించామన్నారు. అలాంటి పాలను పిల్లలకు ఇవ్వకుండా అలాగే ఉంచాలని సూచించారు. కాంట్రాక్టర్‌తో చర్చించి మంచి పాల ప్యాకెట్లు అందిస్తామని చెప్పారు.

సంక్షేమ పాలనకు ఓటేయండి



నమూనా ఈవీఎంలతో ప్రచారాన్ని నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

సిద్దవటం : రాష్ట్రంలో గత 5 సంవత్సరాల కాలం సంక్షేమ పాలన సాగిందని, మరలా అదే పాలన కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలని వైస్ ఎంపీపీ నారపురెడ్డి శ్రీనివాసులరెడ్డి తెలిపారు. సిద్దవటం మండలంలోని మాచుపల్లె గ్రామంలో శనివారం ఆయన స్థానిక వైఎస్‌ఆర్‌సీపీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని ప్రతి ఇల్లు తిరిగి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల బ్యాలెట్ నమూనాలను తీసుకొని రెండు ఓట్లు ఎలా వేయాలో అవగాహన కల్పించారు. రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తులపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కందుల శంకర్ రెడ్డి, వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు నిమ్మకాయల ప్రసాద్‌రెడ్డి, మేకల క్రిష్ణారెడ్డి, చంద్ర ఓబుల్ రెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి, ఉదయ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వన్యప్రాణుల దాహార్తి కోసం నీటి సదుపాయం



కుంటల్లో నీటిని నింపుతున్న దృశ్యం

సిద్దవటం : వేసవిలో నీటి ఎద్దడిని దృష్టిలో పెట్టుకొని సిద్దవటం రేంజ్‌లోని అటవీ పరిసరాల్లో వన్యప్రాణులు, అడవి జంతువులకు తాగునీటి సౌకర్యాలను కల్పించామని రేంజర్ కళావతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వన్యప్రాణులు, అడవి జంతువులు తాగునీటి కోసం గ్రామాల్లోకి రాకుండా కడప డీఎఫ్‌ఓ సందీప్‌రెడ్డి ఆదేశాల మేరకు శనివారం అటవీ ప్రాంతాల్లోని సాసర్ పీట్లతోపాటుగా పలు నీటి కుంటల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని నింపి వన్యప్రాణులకు తాగునీటి సౌకర్యం కల్పించామన్నారు. నీటి కోసం వన్యప్రాణులు గ్రామాల్లోకి వస్తే వాటికి ఎలాంటి హాని తలపెట్టవద్దని సూచించారు. గ్రామాల్లో అడవి జంతువులు వస్తే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. అడవి జంవుతులకు హాని తలపెట్టినట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. కార్యక్రమంలో డీఆర్‌ఓ ఓబులేస్, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

చేసిన అభివృద్ధి కళ్లేదుటే కనిపిస్తోంది



ప్రచారంలో భాగంగా మహిళను ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి

- పిలిస్తే పలికే స్వభావం నాది.. స్థానికుడిని
- గ్రామాల్లో శాశ్వత నిర్మాణాలు చేపట్టాం
- నుండుపల్లెలో ఆకేపాటి ముమ్మర ప్రచారం

సుండుపల్లె(రాజంపేట) : సుండుపల్లె మండలంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథ్ రెడి ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. గడప గడపకు వెళ్లి సీఎం వైఎస్ జగన్ చేసిన మేలును వివరించారు. గ్రామాలలో వైఎస్సార్‌సీపీ ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. శనివారం సుండుపల్లె గ్రామ పంచాయతీలో ఏటిగడ్డరాచపల్లె, బలిజపల్లె, నల్లక్కగారిపల్లె, గుట్టకాడబలిజపల్లె, సామిసేనుగడ్డ మాదిగపల్లెలో ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను రాజంపేట వాసినని, స్థానికుడని, ప్రజలందరికీ అందుబాటులో ఉండే వ్యక్తినని ఓటర్లకు తెలియజేశారు. పిలిస్తే పలికే స్వభావం తనదని, సమస్య ఏదైనా పరిష్కరించేందుకు తాను ముందుంటానన్నారు. వైఎస్సార్‌సీపీ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి జరిగిందని, అది కళ్లదెటే కనిపిస్తోందన్నారు. సచివాలయాలు, రైతు భరోసా, హెల్త్ సబ్ సెంటర్లు లాంటి శాశ్వత నిర్మాణాలు గ్రామాల్లో కనిపిస్తున్నాయన్నారు. రెండవసారి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం తథ్యమన్నారు. ఆ దిశగా ప్రజలు అడుగులు వేస్తున్నారన్నారని, అవి రేపు ఓట్ల రూపంలో వైఎస్సార్‌సీపీని గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎంపీ పీవీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనను మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు యర్రపరెడ్డి, అజయ్‌రెడ్డి, అజంతమ్మ, పార్టీ కన్వీనరు రామస్వామిరెడ్డి, జెడ్పీటీసీ ఇస్మాయిల్, జేసీఎస్ కన్వీనరు రహిమాన్‌ఖాన్, ఎంపీటీసీ నాగేశ్వరరావు, స్థానికనేతలు రెడ్డయ్యరాజు, గంగరాజు, శివకుమార్, మణి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి



ఫ్యాన్ గుర్తుకు ఓటును అభ్యర్థిస్తున్న ఆకేపాటి అనిల్‌కుమార్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు

రాజంపేట రూరల్ : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సీనియర్ నాయకులు ఆకేపాటి అనిల్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని ఎల్లగడ్డ గ్రామంలో శనివారం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ పీసీ యోగీశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులతో కలసి అనిల్‌కుమార్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడపకు వెళ్లి ఒక ఓటు పార్లమెంట్ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి, రెండవ ఓటు అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి గెలుపు కోసం ఫ్యాన్ గుర్తుపై వేసి, వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ విజయంతోనే సంక్షేమ పథకాలు అందుతాయనేది ప్రజలు గుర్తించుకోవాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ వైఎస్ చైర్మన్ డీ భాస్కరరాజు, సర్పంచ్ గౌరీశంకర్, ఎంపీటీసీ ఏ మధుబాబు, నాయకులు బాలరాజు శేఖర్‌రాజు, సూరీ, జానీ, జబ్బార్‌తో పాటు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

తెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

చిన్నమండెం : క్రోధి నామ సంవత్సర ఉగాది (త్రైతశకం) తెలుగు క్యాలెండర్లను ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగు నెలలు అనుసరించుటకు వీలుగా తెలుగు తిథులతో ఆంగ్ల తేదీలను పొందుపరిచి తయారు చేసి ప్రజలకు గొప్ప కాలసూచిక అందించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక రాయచోటి సభ్యులు వరుణ్‌కుమార్, శ్రీనివాసులు రెడ్డి, నాగమల్లేష్, మహీధర, గురుమూర్తి, హరి శివ, వెంకటయ్య, భార్గవ్, నరసింహ, రామాంజనేయులు, పోతులూరు గురుమూర్తి, సాయికుమార్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాడైన పాల ప్యాకెట్లు ఇవ్వొద్దు

వీరబల్లె(రాయచోటి టౌన్) : పాడైన పాల ప్యాకెట్లు ఇవ్వవద్దని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సరసత్వమ్మ సూచించారు. విలేకరులతో ఆమె మాట్లాడుతూ మండలంలోని పెద్ద హరిజనవాడ అంగన్‌వాడీ కేంద్రంలో పాడైన పాల ప్యాకెట్లు ఉన్నట్లు గుర్తించామన్నారు. అలాంటి పాలను పిల్లలకు ఇవ్వకుండా అలాగే ఉంచాలని సూచించారు. కాంట్రాక్టర్‌తో చర్చించి మంచి పాల ప్యాకెట్లు అందిస్తామని చెప్పారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన


పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఎన్నికల అధికారి

సంబేపల్లె : సంబేపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గుట్టపల్లెలో గుదియవాండ్లపల్లిలోని పోలింగ్ కేంద్రాలను ఎన్నికల పరిశీలకులు దిల్ నవాజ్ అహ్మద్ శనివారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలో విద్యుత్తు సౌకర్యం, వికలాంగులకు ర్యాంపు అంశాలను పరిశీలించారు. కేంద్రాల వద్ద ఏమైనా లోటుపాట్లు ఉంటే సరిదిద్దుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రామకృష్ణ, వెంకటసుబ్బయ్య. తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ మ్యానిఫెస్టోను నమ్మొద్దు


గుట్టపాళెంలో ప్రచారం చేస్తున్న డాక్టర్ ఇక్బాల్ అహ్మద్, తదితరులు

కలికిరి : టీడీపీ మ్యానిఫెస్టోను ప్రజలు నమ్మవద్దని రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మెన్ డాక్టర ఇక్బాల్ అహ్మద్ అన్నారు. మండలంలోని గుట్టపాళెం కస్పా, కుమ్మరపల్లి తదితర గ్రామాల్లో ఆయన శనివారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ కూటమి అబద్దపు హామీలతో మరోసారి ప్రజలను మోసం చేయడానికి సిద్ధమైందన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే ముస్లిం మైనార్టీల మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుందని తెలిపారు. వైఎస్సార్‌సీపీ హయాంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ లబ్ధి చేకూరిందని గుర్తుచేశారు. మళ్లీ పేదలకు న్యాయం జరగాలంటే ఎంపీ పీవీ మిథున్ రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలను మూడోసారి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ నల్లారి తిమ్మారెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆహామొహిద్దీన్, జెడ్పీటీసీ పద్మజ, శ్రీకాంత్, వెంకటరెడ్డి, ఎంఐ.హనీఫ్, మధుసూదన్‌రెడ్డి, రత్నశేఖర్‌రెడ్డి, తిరుప్రకాష్ రెడ్డి, బాబురెడ్డి, ఖాసీంసాహెబ్, గోపాల్, హరి, గురు, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించాలి


శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎన్నికల అబ్జర్వర్ కవిత ఎస్.మణ్ణికెరి

పీలేరు : ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించాలని ఎన్నికల అబ్జర్వర్ కవిత ఎస్.మణ్ణికెరి, ఆర్వో ఫర్మాన్ అహ్మద్ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాయచోటి, చిట్వేలు, కోడూరు, గాలివీడు, సంబేపల్లె, బి.కొత్తకోట, మదనపల్లె మండలాలకు సంబంధించి పీవో, ఏపీవోలకు శనివారం మూడో విడత శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంకితభావంతో విధులు నిర్వహించాలని, పోలింగ్ సమయంలో ఎలాంటి భావోద్వేగాలకు లోను కాకుండా సమన్వయంతో పని చేయాలన్నారు. నేటి నుంచి రెండు రోజుల పాటు పోస్టల్ బ్యాలెట్ స్వీకరించునున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు మహబూబ్‌బాషా, ఏఎస్‌వో రామ్మోహన్, ఏడీఏ వై.వి.రమణరావు, తదితరులు పాల్గొన్నారు.


వెలిగల్లు కాలువ ద్వారా లక్కిరెడ్డిపల్లి మండలంలోని చెరువులకు చేరిన నీరు


వెలిగల్లు నీటితో రైతులు సాగుచేసిన వరిపంట

లక్కిరెడ్డిపల్లి
పచ్చదనంతో విలసిల్లి

రైతుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం లక్కిరెడ్డిపల్లి మండలంలో పనులు చేపట్టింది. వెలిగల్లు ప్రాజెక్టు నీటిని అందించేందుకు కాల్వలకు మరమ్మతులు చేయించి.. చెరువులను బాగు చేయించి సాగునీరు అందించేందుకు నడుం కట్టింది. వర్షాభావ పరిస్థితుల్లోనూ ఆ నీరే నేడు మండల వాసుల దాహార్తి తీరుస్తోంది. ప్రభుత్వ సంస్కరణలతో ప్రతి గ్రామానికి సచివాలయం, ఆర్బీకే, హెల్త్ క్లినిక్‌లు రావడంతో సేవలు సులువయ్యాయి. ఇవిగాక సీహెచ్‌సీ, ఆర్టీసీ బస్టాండు నిర్మాణంతో నూతన శోభ సంతరించుకుంది.

కాలేటివాగు ఎత్తిపోతలు ఓ వరం

కాలేటి వాగు వద్ద ఎత్తిపోతల ఏర్పాటు మండల ప్రజలకు ఓ వరం. ఇక్కడి నుంచి పంపింగ్ ద్వారా ప్రతి చెరువుకు సాగునీరు, ప్రతి పల్లెకు తాగునీరు చేర్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ఇప్పటికే కాల్వల అనుసంధానానికి సర్వే, చెరువులకు మరమ్మతులు పూర్తి చేశారు. రోళ్లమడుగులో తాగునీటి పథకం ఏర్పాటుతో స్థానికుల నీటి కష్టాలు తీరిపోయాయి.


కాలేటి వాగు నుంచి సాగునీరు అందించేందుకు జరుగుతున్న పనులు

- లక్కిరెడ్డిపల్లె మండలానికి వెలిగల్లు నీరు
- కొనసాగుతున్న కాలేటి వాగు ఎత్తిపోతల పథకం పనులు
- రోగులకు అందుబాటులో లక్కిరెడ్డిపల్లె సీహెచ్‌సీ భవనం
- రాయచోటి–చాగలమర్రి రహదారి విస్తరణతో మారిన రూపురేకలు
- రోళ్లమడుగు నీటి పథకంతో శాశ్వత పరిష్కారం

లక్కిరెడ్డిపల్లి : లక్కిరెడ్డిపల్లె మండలంలో పి పందిళ్ళపల్లె, కుర్నూతల, కస్తూరిరాజుగారిపల్లె, మద్దిరేవుల, అనంతపురం, చౌటపల్లి, రెడ్డివారిపల్లె, అప్పకొండయ్యగారిపల్లె, లక్కిరెడ్డిపల్లె, దిన్నెపాడు గ్రామాలతోపాటు దిగువన రామాపురం మండలానికి వెలిగల్లు ప్రాజెక్టు సాగునీరు చేరడంతో రైతన్నలు వరి, వేరుశనగ, సాగు చేసుకుని లాభాలు గడించారు. ఉద్యాన పంటల సాగుకు మొగ్గు చూపుతున్నారు. తాగునీటికి ఇబ్బందులు తొలగాయి.

రూ.7 కోట్ల నిధులతో కార్పొరేట్ ఆసుపత్రి

లక్కిరెడ్డిపల్లిలో రూ.7 కోట్ల నిధులతో కార్పొరేట్ ఆస్పత్రి భవనాన్ని నిర్మించారు. 30 పడకలు, అనుభవజ్ఞులైన వైద్యులు, తగిన సిబ్బందిని ప్రభుత్వం నియమించడంతో సకాలంలో వైద్యం అందుతోందని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని 16 గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రజలేగాక, రామాపురం మండల రోగులు ఇక్కడ చికిత్స పొందుతున్నారు.


లక్కిరెడ్డిపల్లె ఆసుపత్రి


మార్లవాండ్లపల్లి–అప్పలరాజుగారిపల్లె మలువు వరకు తారురోడ్డు

జాతీయ రహదారి విస్తరణ

రాయచోటి–చాగలమర్రి జాతీయ రహదారి పనులు వేగంగా జరుగుతున్నాయి. లక్కిరెడ్డిపల్లె టౌన్‌లో నాలుగు వరుసల రహదారి నిర్మిస్తున్నారు. విశాలమైన డ్రైనేజీ ఏర్పాటు చేయడంతో ఏర్పాటు చేయడం జరుగుతోంది. రోడ్డుకు ఇరువైపులా దుకాణాదారులు, ఇళ్ల కోల్పోయిన వారికి ప్రభుత్వం నష్టపరిహారం అందజేసింది. అటు వాహనదారులు, ఇటు దుకాణాదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.


మద్దిరేవుల ఈడిగపల్లె కస్పాలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, హెల్త్ క్లీనిక్


కాలేటీ వాగు ఎత్తిపోతలపథకం ద్వారా నీటిని నింపడానికి మండలంలో చెరువులకు మరమ్మత్తులు


లక్కిరెడ్డిపల్లెకు వెళ్లే రోళ్లమడుగు నీటి పథకం


రాయచోటి–చాగలమర్రి జాతీయ రహదారితో లక్కిరెడ్డిపల్లెలో నాలుగువరుసల రోడ్లు పనులు

సచివాలయాలతో పరిపాలన సులభతరం


లక్కిరెడ్డిపల్లె సచివాలయం

11 గ్రామ సచివాలయాలు, 11 రైతు భరోసా కేంద్రాలు, 11 హెల్త్ క్లీనిక్‌లు ఏర్పాటు చేయడంతో పరిపాలన సులభతరంగా మారింది. గతంలో చిన్న సర్టిఫికెట్ కావాలన్నా మండల కేంద్రానికి వెళ్లాల్సిన పరిస్థితి. ప్రస్తుతం ఆయా గ్రామ సచివాలయాల్లోనే అందుతున్నాయి. రైతు భరోసా కేంద్రాల ఏర్పాటుతో రైతులకు సౌకర్యాలు సమకూరాయి. హెల్త్ క్లీనిక్‌ల ద్వారా వైద్యం అందుతోంది. మండలంలోని అన్ని గ్రామాలలో సిమెంట్ రోడ్లను వేయడం జరిగింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీలో పూర్తి స్థాయిలో సీసీ రోడ్లను నిర్మించారు.

ఆర్టీసీ బస్టాండ్‌కు నూతన శోభ


రూ.47 లక్షలతో నిర్మిస్తున్న లక్కిరెడ్డిపల్లె ఆర్టీసీ బస్టాండ్

లక్కిరెడ్డిపల్లె టౌన్‌లోని వేంపల్లి రోడ్డులో నిరుపయోగంగా ఉన్న ఆర్టీసీ బస్టాండ్‌ను ప్రభుత్వం రూ.47 లక్షలు వెచ్చించి భవన సముదాయాలతో నూతన రూపు తెచ్చింది. బస్టాండు ఆవరణంతా సిమెంటు రోడ్డు వేసి, మహిళలకు ఇబ్బంది కలగకుండా మరుగుదొడ్ల సౌకర్యం కలిపించారు. రాయచోటి నుంచి వేంపల్లి, పులివెందుల, రామాపురం, గాలివీడు మండలాల వాసులకు ఇది సౌకర్యంగా మారింది.

జగనన్న కాలనీతో పేదలకు ఇళ్లు

జగనన్న కాలనీల ఏర్పాటుతో లక్కిరెడ్డిపల్లె మరింత అభివృద్ధి పథంలో సాగుతోంది. మండలంలో ఐదు జగనన్న కాలనీలు ఏర్పాటయ్యాయి. చింతకుంట, వానపల్లె సమీపంలో పూర్తిస్థాయిలో ఇళ్ల నిర్మాణం పూర్తయింది. రామాపురం రోడ్డు మార్గంలో నిర్మాణ దశలో ఉంది. కోనంపేట, అనంతపురం, మద్దిరేవుల, బుడిదగుంటపల్లెలలోనూ పక్కా ఇళ్లు నిర్మించుకున్నారు. మండలానికి 1719 పక్కా గృహాలు మంజూరు కాగా, 1100 ఇల్లు పూర్తి అయ్యాయి. అర్హులైన ప్రతి ఒక్కరూ గృహాలను నిర్మించుకున్నారు.

మీ సహకారంతోనే మా విజయం

పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి


ఎర్రకోటపల్లె పంచాయతీలో ఇంటింటి ప్రచారం చేస్తున్న పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

కలకడ : మీ అందరి సహకారంతోనే ఎమ్మెల్యేగా నేను, ఎంపీగా పివి.మిథున్‌రెడ్డి విజయం సాధిస్తున్నామని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని ఎర్రకోటపల్లె పంచాయతీ ఎర్రకోటపల్లె, గొళ్ళపల్లె, పాపిరెడ్డిగారిపల్లె, గువ్వలవారిపల్లె, సింగనొడ్డుపల్లె, తదితర గ్రామాలలో శనివారం ఆయన ఇంటింటి ప్రచారం చేసి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని కోరారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నామని, ఓడినా, గెలిచినా స్వగామంలో ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీదేవి, జడ్పీటీసీ హారిక, జల్లా రాజగోపాల్‌రెడ్డి, రవికుమార్‌రెడ్డి, కమలాకర్‌రెడ్డి, వెంకట్రమణారెడ్డి, డాక్టర్ పురుషోత్తంనాయుడు ,క్రిష్టారెడ్డి, ప్రదీప్‌రెడ్డి, ద్వారకనాథరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, మస్తాన్, సురేష్ నాయక్, జివి.కిషోర్, సరళ, షావత్ అలీఖాన్, సుల్తానీ బాషా, జీపులక్రిష్ణ, కెఎస్‌మస్తాన్, జిలానీ, మదుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

హామీలు వందశాతం అమలు చేస్తారు

కేవీపల్లె : మండలంలో మరింత అభివృద్ధి ఆకాంక్షిస్తూ వైఎస్సార్‌సీపీని గెలిపించాలని పీలేరు, కేవీపల్లె మండలాల పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జి.వి శ్రీనాథరెడ్డి, అయ్యప్ప రెడ్డి అన్నారు. మండలంలోని కేవీపల్లె, కుమ్మరపల్లె, రాములవారిపల్లె, తోటిహరిజనవాడ, కొత్తపల్లె, లక్ష్మీరెడ్డిగారిపల్లె తదితర గ్రామాల్లో శనివారం వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు ఏదైనా హామీ ఇస్తే వందశాతం అమలు చేస్తారన్నారు. ప్రతిపక్ష నాయకులు గెలవడానికి ఆచరణ సాధ్యం కాని హామీలు ఇస్తూ దగా చేస్తున్నారన్నారు. రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డిలను మరోసారి గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి, సి.కె.యర్రమరెడ్డి, గజ్జెల శీన్ రెడ్డి, యర్రమరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, సైపుల్లాఖాన్, శ్రీనివాసులు, ముబారక్, లాల్‌ఖాన్, అప్పిరెడ్డి, మహేష్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, తారకనాథరెడ్డి, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

గుర్రంకొండ : రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డిలను మరోసా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తనయుడు చింతల సాయికృష్ణారెడ్డి అన్నారు. గుర్రంకొండ పట్టణంలో శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీడీ నేతల కల్లబొల్లి మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలను అమలుచేసి పేదల గుండెల్లో చిరస్థాయిగా జగనన్న నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సమ్రీన్ ముక్తియార్, ఖాదిర్, జమీర్, వెంకటేష్, గణేష్, జయేంద్ర, ఇర్షాద్, అన్వర్,జమీర్, రజాక్, సుబ్బయ్య పాల్గొన్నారు.

చంద్రబాబు హామీలు నమ్మొద్దు

వాల్మీకిపురం : చంద్రబాబు మోసపూరిత హామీలను నమ్మరాదని సర్పంచ్ గంగులమ్మ, ఉప సర్పంచ్ కేశవ రెడ్డి అన్నారు.పట్టణంలోని కోనేటివీధి, గాంధీపేటలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని మరోసారి సీఎంగా గెలిపించుకోవాలన్నారు. అలాగే మండలంలోని ఎగువ బూడిదవేడు, దిగువ బూడిదవేడులో మండల పార్టీ అధ్యక్షులు నీళ్లభాస్కర్, శ్రీధర్‌రాయల్, రాయుడు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజగోపాల్‌రెడ్డి, మధు, రఘు, ఖాదరి, సుధాకర్, అష్రఫ్, నాగరాజ, చలపతి, సైపుల్లా, చికెన్‌మస్తాన్, ఇబ్రహీం, అంజి, బబ్లూ, శ్రీనివాసులు పాల్గొన్నారు.


కరపత్రాలను పంపిణీ చేస్తున్న సర్పంచ్ గంగులమ్మ, ఉపసర్పంచ్ కేశవ రెడ్డి


గుర్రంకొండలో ప్రచారం నిర్వహిస్తున్న చింతల సాయికృష్ణారెడ్డి



కేవీపల్లెలో ఎన్నికల ప్రచారం చేస్తున్న పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి

జగనన్న చెప్పాడంటే.. చేస్తాడంతే


ఎన్నికల ప్రచారంలో జి.వి.రాకేష్‌రెడ్డి

పీలేరురూరల్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు ఏదైనా చెప్పాడంటే చేస్తాడని వైఎస్సార్‌సీపీ నాయకులు జి.వి. రాకేష్‌రెడ్డి అన్నారు. పీలేరు పట్టణంలోని కోటపల్లె క్రాస్, తిరుపతి రోడ్డు తదితర ప్రాంతాల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాజంపేట ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిన, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, ఎం.విశ్వష్టారెడ్డి, సురేంద్రనాథరెడ్డి, వెంకటరమణారెడ్డి, అరుణ, ద్వారకనాథరెడ్డి, షాను, సి.వి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకుందాం


మాట్లాడుతున్న మాజీ సింగల్ విండో అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి

గాలివీడు : వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని మాజీ సింగల్ విండో అధ్యక్షుడు పొట్ల వెంకటరమణారెడ్డి(బుల్లెట్) అన్నారు. మండలంలోని నూలివీడు గ్రామంలో విలేకరులతో శనివారం ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ఇటీవల మదనపల్లె, రాజంపేటను జిల్లాగా చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి గడికోట శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిలను గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కృష్టారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈవీఎంలపై అవగాహన

సంబేపల్లె : సార్వత్రిక ఎన్నికలలో భాగంగా శనివారం పెద్దబిడికిలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్దన్ రెడ్డి, ఎంపీపీ నాగశ్రీలక్ష్మీలు ప్రజలకు ఓటు వేయడంపై అవగాహన కల్పించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి జగన్ మోహన్ రెడ్డిని మళ్లీ సీఎం చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్ వెంకట రమణ నాయక్ పాల్గొన్నారు.

ఆదరించండి.. ఆశీర్వదించండి..

ఇంటింటి ప్రచారంలో శ్రీకాంత్‌రెడ్డి


ఓటర్ల వద్ద అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి టౌన్ : నన్ను ఆదరించి ఆశీర్వదించండి...ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి గెలిపించండి అంటూ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. రాయచోటి రూరల్ పరిధిలోని పెమ్మాడపల్లె, దిగువ అబ్బవరం గ్రామాలలోని ఏపీ స్టేట్ సివిల్ సప్లై డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, ఎంపీపీ రాజమ్మ, మండల బీసీ నాయకుడు పల్లపు రమేష్, వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రతాప్‌రెడ్డి, తిరుపాల్ నాయుడుల ఆధ్వర్యంలో శనివారం ఇంటింటా ప్రచారం చేశారు. ఆయన తమ పల్లెకు వస్తున్నాడన్న విషయం తెలుసుకున్న ఆ గ్రామాల ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. గజమాలలతో ఘనంగా ఆహ్వానించారు.

దళిత మనోభావాలు దెబ్బతీశారు

దళితుల మనోభావాలను దెబ్బతినే విధంగా చంద్రబాబు ప్రవర్తించాడని హరిజనవాడ ప్రజలు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఎదుట వాపోయారు. గతంలో ఎస్సీలలో ఎవరు పుట్టాలని కోరుకుంటారని చంద్రబాబు అన్నారన్నారు. దళితులను గుండెల్లో పెట్టుకునే వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అని స్పష్టం చేశారు.

బీసీలు అంటే బ్యాక్ వర్డ్ కాదు..

బీసీలు అంటే బ్యాక్ వర్డ్ కాదని...బ్యాక్ బోన్ అని నిరూపించిన నాయకుడు జగన్ మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా పెమ్మాడపల్లె గరుగుపల్లెకు వెళ్లిన ఆయనను గరుగుపల్లె వడ్డెర్లు అక్కున చేర్చుకున్నారు. వడ్డెర్లు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ఈ జగన్ ప్రభుత్వం మేలు చేసిందని చెప్పారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ బలహీన వర్గాల సంక్షేమం కోసం 53 కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అర్హతే ఆధారంగా అన్ని సంక్షేమ పథకాలు అందించారని చెప్పారు. రాష్ట్రంలో వడ్డెర్లకు రెండు ఎమ్మెల్యేలు, 6 మున్సిపాల్టీలు, వివిధ కార్పొరేషన్లలో జగన్‌మోహన్‌రెడ్డి పదవులు ఇచ్చారని పల్లపు రాజమ్మ అన్నారు. రాయచోటి ఎంపీపీగా రెండు మార్లు అవకాశం కల్పించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మడితాటి రజనీకాంత్‌రెడ్డి, రెడ్డెయ్య, కోటకొండ వెంకటరమణ, మద్దిశెట్టి రామాంజులు, అరమాటి సురేష్, పల్లపు శివయ్య, నరసింహులు, భాస్కర్, రామాంజులు, అరమాటి విశ్వనాథ, రమణ శ్రీను, బాలిరెడ్డి, రాజారెడ్డి, గోపాల్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.